# రంభా..హా..హా..హా

డాక్టర్ పి.వెంకటరామిరెడ్డి




ఏడాదిపాటు రామనాథం చేసిన తపస్సు ఫలించింది. దేవుడు ప్రత్యక్షమైనాడు. అయితే ప్రత్యక్షమైంది ఏ దేవుడో రామనాథం పోల్చుకోలేక పోయాడు. ఇంతకుముందు ఏ పౌరాణిక సినిమాలోనూ ఆ రూపాన్ని చూసిన గుర్తు లేదు. పైగా రామనాథం ఏ ఒక్క దేవుడ్ని దృష్టిలో పెట్టుకుని తపస్సు చేయలేదు. కేవలం 'దేవుడా! దేవుడా!' అంటు స్మరిస్తున్నాడంటే, అందుకే తన క్యూరియాసిటీ వణుచుకోలేక దేవుడు "భక్తా! నీకేం వరం కావలెనో కోరుకో!" అనే డైలాగు వాడకముందే "స్వామీ! యింతకీ తమరు.. విష్ణు స్వరూపమా? లేక ఈశ్వర సంభూతులా..." అంటు కొశ్చన్ మార్క్ ఫేసు పెట్టాడు.

దేవుడు చిరాకు పడలేదు. పైగా చిద్విలాసంగా నవ్వుతూ చెప్పాడు. "ఏ దేవుణ్ని పేరు పెట్టకుండ తపస్సు చేసే నీలాంటి వాళ్లను డీల్ చేయడానికి మీ కేబినెట్‌లో 'మినిస్టర్ వితౌట్ పోర్ట్‌ఫోలియో' లా మా దేవ లోకంలో నీలాంటి వాళ్లుంటారు... ఇంతకీ ఈ ఇరవై ఒకటో శతాబ్దంలో కూడ యమ సీరియస్‌గా యింత ఘోరమైన తపస్సు చేస్తున్నావ్. "యింతకీ నీ ప్రాబ్లమేంటోయ్?" "మరేం లేదు స్వామీ!... మరేమో..." అంటూ నసగ సాగాడు. రామనాథం తన కోరిక నెలా బయట పెట్టాలో తెలియక. "నీకేం కావాలో ధైర్యంగా అడుగు మిస్టర్!" అని దేవుడు అభయమివ్వడంతో తన కేం కావాలో నాలుగు ముక్కల్లో గబగబా కక్కేశాడు.

దేవుడొక్కసారి షాక్ తిన్నట్లయి అంతలోనే తేరు కుని అయిదు నిమిషాలు ఆపకుండ నాన్‌స్టాప్‌గా నవ్వేసి అతి కష్టం మీద హాశ్చర్యంలోంచి తేరుకుని "నీ సర్వీసులో ఎంతో మందికి వరాలిచ్చాను. కాని యిలాంటి కోరిక యింతవరకు ఎవరు కోరలేదు. మొత్తం మీద మంచి కళా పోషకుడి లాగున్నావోయ్ ఏమైతేనేం నీ కోరిక తీరుగాక! గ్రాంటెడ్!" అన్నాడు.

"ధన్యుణ్ణి స్వామీ! ధన్యుణ్ణి" అంటూ సాష్టాంగ ప్రమాణం చేయబోయాడు రామనాథం.

"మరీ అంత పౌరాణిక భాష వాడక్కర లేదు. సింపుల్‌గా థాంక్స్ అంటే సరిపోతుంది" అని కాసేపాగి మళ్లీ కంటిన్యు చేశాడు దేవుడు. ఈ వరానికో కండిషన్. యిది కేవలం ఒక్కసారికే పనికొస్తుంది. పదే పదే ట్రై చేసే అవకాశం లేదు. యింకో విషయం అసలిలాంటి వరాలివ్వడానికి మా దేవలోకం రూల్స్ ఒప్పకోవు. నీ కోరిక స్వర్గ సుఖాలు అనే కేటగిరీలో కొస్తుంది. అవి కేవలం దేవతలకు మాత్రమే పరిమితం. అందుకే యిక మీదటెవ్వరూ యిలాంటి వాటి కోసం తపస్సు చేయకు" ఆటంబాంబులు తమ జన్మ హక్కని వాటిని తయారు చేయడం, వాడడం మీలాంటి వాళ్ళకు నిషిద్ధం అని ఇండియా లాంటి దేశాలకు వార్నింగ్ యిచ్చే అమెరికా ప్రెసిడెంట్‌లా రామనాథానికి హెచ్చరిక చేసి దేవుడు అదృశ్యమైనాడు.

దేవుడి కండిషన్‌కు రామనాథం కాస్త ఫీలయినా, దొరికిందే చాలన్న ఆనందంతో ఇల్లు చేరాడు. తాను తపస్సులో వున్నప్పుడు పెరిగిన గడ్డం, మీసాల్ని నీట్‌గా షేవ్ చేసుకుని, ఆఫ్టర్ షేవ్ లోషన్లు, స్ప్రేలు బాడీ నిండి గట్టిగ దట్టించి ఆ రాత్రికే దేవుడిచ్చిన వరాన్ని సద్వినియోగపరచుకోవాలని నిర్ణ యించుకున్నాడు. ఇంతకీ రామనాథానికి చిక్కిన వరమేమిటంటే తాను ఏ భామనైతే కోరుకుంటాడో, ఆ అందాల చిలకని పేరు పెట్టి మూడుసార్లు పిలవగానే తన పక్క చేరిపోతుంది. శృంగార రసగంగలో ముంచెత్తుతుంది. అంటే సోకాల్డ్ స్వర్గ సుఖమన్నమాట! ఈ పిసినారి దేవుడు ఒక్క ఛాన్స్ యిచ్చాడు. దాన్ని పర్‌ఫెక్టుగా వుపయో గించుకోవాలి అనుకున్నాడురామనాథం. అందుకే ఆ రాత్రి ఏ సుందరాంగి అందాలతో విందు చేసుకోవాలా అని తెగ ఆలోచించసాగాడు.

తన ఫేవరేట్ బ్యూటీ క్వీన్ ఒకరొక్కర్నే గుర్తు చేసుకోసాగాడు. అతని మనసులో మొట్టమొదలు శ్రీదేవి మెదలింది. కానీ అంతలోనే 'నో!' అనుకున్నాడు. శ్రీదేవి యిప్పుడు పూర్తిగా డౌన్ అయిపోయింది.

నెక్స్ట్ మాధురీ. ప్చ్! లాభం లేదు. నవ్వితే నోటి నిండ పళ్లే తప్పితే ఒంటి మీద కావాల్సినంత కండ లేదు. అందుకే రిజెక్ట్ చేశాడు.

జూహీ... ప్చ్! అంత సెక్సీగా వుండదు.

రోజా.. బ్లాక్ బ్యూటీస్ తన కంత యిష్టముం డదు.

నగ్మా... బెడ్ మీదకు పనికొచ్చే బాడీ గాదు.

మరి ఎవరు?... రాత్రి పదకొండయినా ఎవర్నీ సెలక్ట్ చేసుకోలేకపోయాడు. ఈ భూలోకంలో తనకు నచ్చిన ఆడే లేదా అని విసుక్కుంటుం డగా అప్పుడు గుర్తొచ్చింది రామనాథానికి రంభ! ఎస్. దేవలోకపు రంభకు నిజమైన వారసురాలు భూలోక రంభ. వేడెక్కించే ఫిగరూ, కైపెక్కించే వగరూ కలబోసిన 'రంభ' రైట్ చాయిస్ అనుకు న్నాడు.

అనుకున్నదే తడవు బెడ్ మీద పడుకుని "రంభా... రంభా" అంటే మూడుసార్లు పేరును వుచ్చరించసాగాడు.

పది నిమిషాలయినా రంభ రాలేదు. అదేంటి దేవుడి వరం పనిచేయడం లేదు అనుకున్నాడు. అయినా ఏ మద్రాసులోనో హైద్రాబాదులోనో వుంటుంది వచ్చేసరికి టైం పడుతుంది అనుకుం టుండగానే తలుపు తట్టిన శబ్దమైంది

ఓహ్! రంభ వచ్చేసింది. అనుకుంటూ వళ్లంతా విద్యుత్తు ప్రవహిస్తుండగా వెళ్లి తలుపు తీశాడు. ఎల్చున్నదెవరో తొందర్లో పోల్చుకోలేక కళ్ళు నులుముకుని మళ్లీ చూశాడు.

"నేనండీ! గుండమ్మ కంపెనీ 'రంభను' నిద్రలో జోరీగలాగా చెవి దగ్గర రంభా! రంభా! అంటూ మీరు పిల్చినట్టయి లగెత్తుకొచ్చినా! లోపలికి రానా?" అంటూ మెలికలు తిరిగిపోతున్న తన ఓల్డ్ ఫ్రెండు రంభ సాని చెప్పింది. పూర్తిగా వినకుండానే దబ్బున నేల మీద పడిపోయాడు రామనాథం.

పేరు వుచ్చరించగానే, ఆ పేరు గల వాళ్ళు ఎవరు దగ్గర్లో వుంటే వాళ్లకే ఆ 'సిగ్నల్' చేరుతుం దన్న విషయాన్ని చెప్పడం దేవుడు మరచాడో లేక కావాలనే దాచాడో తెలుసుకోవాలంటే రామనాథం యింకోసారి తపస్సు చేయాల్సిందే.

